


# నవతరం

హైదరాబాద్ | గురువారం, జూన్ 4, 2026 | సంపుటి:13 | సంచిక :10 | పేజీలు:4 | వెల:5

# డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్

- సదస్సులో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడికి ఆహ్వానం
- సానుకూలంగా స్పందించిన మషాటిలే
- భారత్, దక్షిణాఫ్రికాల మధ్య చారిత్రక బంధం ఉందని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026 కార్యక్రమాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనాలంటూ దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు ఆ దేశ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సీఎం ఆహ్వానంపై మషాటిలే సానుకూలంగా స్పందించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో పాల్ మషాటిలే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రతినిధుల బృందంతో సీఎం సమావేశమయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య పర్యాటకం, పరిశ్రమలు, పెట్టుబడుల విషయంలో పరస్పర సహకారంపై చర్చించారు.



## కోటి మందితో
# యోగాంధ్ర-2026



- జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగాంధ్ర-2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. "యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో

2లో

# కేంద్రంపై పోరుకు ఉమ్మడి కార్యాచరణ




- 8న ఇండియా కూటమి పక్షాల భేటీ
- 15 విపక్ష పార్టీలు హాజరయ్యే అవకాశం
- తొలిసారిగా టీవీకే పార్టీకి ఆహ్వానం

2లో

న్యూఢిల్లీ: ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, కూటమిలో నెలకొన్న అభిప్రాయ భేదాల నేపథ్యంలో మరోమరు విపక్షాల ఐక్యత చాటేందుకు, కేంద్ర ప్రభుత్వంపై పోరుకు ఉమ్మడి కార్యాచరణ ప్రకటించేందుకు విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు 8వ తేదీన హస్తినలో భేటీకానున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా తృణముల్ అధినేత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ

# రెండ్రోజులు తేలికపాటి వర్షాలు

- చాలా ప్రాంతాల్లో తేలికపాటి, కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు
- చురుకుగా నైరుతి రుతుపవనాలు... నేడు కేరళను తాకే అవకాశం





# సంఘాలు పెట్టుకుని నాయకులు బాగుపడ్డారేమో కానీ...!

- కులాలపై పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు..
- సంఘాలు పెట్టుకుని నాయకులు బాగుపడ్డారు కానీ ఆయా కులాల ప్రజలు నష్టపోయారన్న పవన్
- గత వైసీపీ పాలనలో కుల దూషణలు, రాజకీయాలు పరాకాష్ఠకు చేరాయని విమర్శలు
- డాక్టర్ సుధాకర్, దళిత యువకుడి హత్య వంటి ఘటనలను ప్రస్తావించిన జనసేనాని
- కులాల ఐక్యతే తమ సిద్ధాంతమని, దీనికి చరమగీతం పాడతామని స్పష్టీకరణ



# సీబీఐతో విచారించాలి

- పరీక్ష నిర్వహణ, ఎంపికలో అంతులేని అక్రమాలు కనిపిస్తున్నాయి
- ఇష్టారాజ్యంగా జీవోలతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చేశారు
- దీనివల్ల అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగింది
- పార్టీ నుంచి లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి తరఫున న్యాయ పోరాటం చేస్తాం

2లో

# ఢిల్లీలో ఘోరం



- ఇరుకైన హోటల్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 11 మంది విదేశీయులుసహా 21 మంది సజీవదహనం
- పలువురికి గాయాలు
- 35 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు
- శిథిలంగా మారిన ఐదంతస్తుల భవంతి
- ప్రాణాలను కాపాడుకునేందుకు చిన్నారితో మూడో అంతస్తు నుంచి దూకిన మహిళ
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని

2లో




2లో

# దేశభక్తి గురించి పవన్‌కల్యాణ్ దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు

- కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఫాలింగ్ జరుగుతోంది
- మోదీ-- రేవంత్ భాగస్వామ్య ప్రభుత్వం
- రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తోంది
- మొదటి అర్ధభాగం అట్టర్ ఫ్లాప్.. మిగతా అర్ధభాగం మరింత అధ్వానం
- 2027లో పాదయాత్ర చేద్దామనే ఆలోచనలో ఉన్నట్లు కేటీఆర్ వెల్లడి

ఆయన సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం.. పెత్తనం చేస్తామంటే ఒప్పుకోం



# అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం..

- రష్యా 'ఎలిమెంట్ గ్రూప్'కు నారా లోకేష్ ఆఫర్
- రష్యా సెమీకండక్టర్ దిగ్గజం ఎలిమెంట్ గ్రూప్‌తో మంత్రి లోకేష్ భేటీ
- విశాఖ, నెల్లూరు, శ్రీసిటీలలో తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- సెమీకండక్టర్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఎలిమెంట్ గ్రూప్
- అంతర్గత చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటన




- ప్రజల ప్రాణాలతో చెలగాటం.. చనిపోయిన మేకల మాంసం విక్రయాలపై తీవ్ర ఆరోపణలు
- కాసుల కక్కుర్తికి కలుషిత మాంసం వ్యాపారం.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు
- కుక్కల దాడుల్లో, వ్యాధులతో చనిపోయిన మేకలే మార్కెట్‌కు చేరుతున్నాయా?
- ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు తూట్లు.. తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్
- ఆరోగ్యకరమైన మాంసమా..? చనిపోయిన జంతువుల మాంసమా..? వినియోగదారుల్లో ఆందోళన
- మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక శాఖల సంయుక్త దాడులు నిర్వహించాలని విజ్ఞప్తి

# చచ్చిన మేకల మాంసం దందా

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం రోగగ్రస్తమైన లేదా వినియోగానికి అనర్హమైన మాంసాన్ని విక్రయించడం చట్టవిరుద్ధం. మాంసం విక్రయించే ప్రతి దుకాణానికి స్థానిక సంస్థల లైసెన్స్ తప్పనిసరి. విక్రయించే మాంసం ప్రభుత్వ గుర్తింపు పొందిన వధశాల నుంచి రావాలి. అలాగే పశు వైద్యాధికారి ధృవీకరణ లేకుండా మాంసం విక్రయించరాదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు, లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది.

రోగగ్రస్తమైన లేదా చనిపోయిన మేకలు, గొర్రెల మాంసాన్ని వినియోగించడం వల్ల ఆహార విషబాధ, తీవ్రమైన వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, పేగు సంబంధిత ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాల్మొనెల్లా, ఈ-కోలై వంటి హానికర బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై ఇటువంటి కలుషిత మాంసం ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. అందుకే పశువైద్య పరీక్షలు పూర్తయిన, అధికారికంగా ధృవీకరించబడిన మాంసాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



**నవతరం ప్రతినిధి, ఖమ్మం/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంతో పాటు నియోజకవర్గ పరిధిలో మటన్ విక్రయాల వెనుక భారీ అక్రమ దందా సాగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమాయక ప్రజల ఆరోగ్య పరిస్థితిని పణంగా పెడుతూ, కొంతమంది మాంసం దుకాణదారులు కాసుల కక్కుర్తి కోసం చచ్చిన మేకల మాంసాన్ని మార్కెట్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఈ మాంసం తిని రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నా, సంబంధిత అధికారులు మాత్రం కళ్లుండి కపట నిద్ర నటిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో తీవ్రమైన వేసవి ఉష్ణోగ్రతల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని అంటువ్యాధులు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులు సోకి మేకలు అకస్మాత్తుగా మృతి చెందుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా "మేకలు, గొర్రెల ప్లేగు వ్యాధి, పేగుల విషవ్యాధి, ఊపిరితిత్తుల వాపు వ్యాధి, నీలి నాలుక వ్యాధి, నోరు--కాళ్ల వ్యాధి వంటి అంటువ్యాధులు వ్యాపించడం వల్ల మేకలు, గొర్రెల మరణాలు సంభవిస్తున్నాయని పశువైద్య నిపుణులు చెబుతున్నారు."

కొన్ని పల్లెటూళ్లలో గొర్రెల, మేకల కాపరులు నష్ట నివారణ కోసం లేదా అవగాహన లేక ఇటువంటి చనిపోయిన మేకలను వాటాలుగా పంచుకొని స్థానికంగా అమ్మేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, మరో విచిత్రమైన, ఆందోళనకరమైన పరిస్థితి అశ్వారావుపేట మండల కేంద్రంలో దర్శనమిస్తోంది. పట్టణంలో వీధి కుక్కల సంఖ్య మితిమీరిపోవడంతో ఒంటరిగా అటు ఇటు తిరుగుతున్న మేకలపై కుక్కల మందలు దాడులు చేసి చంపేస్తున్నాయి. అయితే వ్యాపారమే పరమావధిగా భావించే కొంతమంది దుకాణదారులు ఇటువంటి కుక్కల దాడిలో చనిపోయిన లేదా రోగాలతో మరణించిన మేకలను నామమాత్రపు ధరలకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సాధారణంగా బ్రతికి ఉన్న ఆరోగ్యకరమైన మేకను కోసి విక్రయించే మాంసానికి, కుక్కల దాడిలోనో లేదా రోగంతోనో చచ్చిన మేక మాంసానికి అసలు పోలికే ఉండకూడదు. కానీ ఇక్కడి దుకాణదారులు ఆ రెండింటినీ కలిపేసి ఒకే ధరకు విక్రయిస్తుండటం గమనార్హం. వినియోగదారుడికి ఏది ఆరోగ్యకరమైన మాంసమో, ఏది చనిపోయిన జంతువు మాంసమో గుర్తుపట్టలేని విధంగా ఐస్ ముక్కలు, ఇతర పద్ధతులను ఉపయోగించి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధరలో ఎలాంటి మార్పు లేకపోగా ప్రజల జేబులు గుల్ల చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోగగ్రస్తమైన లేదా చనిపోయిన జంతువుల మాంసం తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, తీవ్రమైన వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, పేగు ఇన్‌ఫెక్షన్లు, సాల్మొనెల్లా, ఈ–కోలై వంటి బ్యాక్టీరియా సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై ఇటువంటి కలుషిత మాంసం తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీగా ఉంటూ మున్సిపాలిటీగా రూపాంతరం చెందుతున్న క్రమంలో అసలు ఈ మాంసం విక్రయాలపై నియంత్రణ ఎవరిది, ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారం ప్రకారం చట్టపరమైన నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. నిబంధనల ప్రకారం స్థానిక పరిధిలోని మాంసం దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేయడం, సదరు దుకాణాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేయాల్సిన ప్రాథమిక బాధ్యత స్థానిక సంస్థల అధికారులదే. ప్రతి దుకాణంలో విక్రయించే మాంసం ప్రభుత్వ గుర్తింపు పొందిన వధశాల నుంచే రావాలని, పశువైద్యాధికారి చేత సదరు జంతువుకు ఎలాంటి వ్యాధులు లేవని ధృవీకరణ పొందడం తప్పనిసరి.

అయితే స్థానికంగా అనేక దుకాణాల్లో ఈ నిబంధనలు అమలవుతున్నాయా లేదా అనే అంశంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత శాఖలు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

మరోవైపు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం రోగగ్రస్తమైన లేదా వినియోగానికి అనర్హమైన మాంసాన్ని విక్రయించడం తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు మాంసం దుకాణాల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపే అధికారం కలిగి ఉంటారు. అలాగే వైరస్‌లు లేదా అంటువ్యాధుల వల్ల మేకలు చనిపోతుంటే వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వీర్యం చేసి పూడ్చిపెట్టేలా చూడటం, వాటి మాంసం మార్కెట్లోకి రాకుండా చర్యలు తీసుకోవడం పశుసంవర్ధక శాఖ అధికారుల బాధ్యతగా ఉంది.

ఇంత జరుగుతున్నా ఈ ఆరోపణలపై ఇప్పటివరకు సమగ్ర స్థాయిలో తనిఖీలు జరిగినట్లు ప్రజలకు సమాచారం లేకపోవడం గమనార్హం. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో తక్షణమే మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ, రెవెన్యూ, పోలీసు మరియు పశుసంవర్ధక శాఖల అధికారులు సంయుక్త టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి మాంసం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే అవకాశం ఉన్న ఇటువంటి ఆరోపణలపై అధికారులు వెంటనే స్పందించి, మాంసం నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశం కావడంతో సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.


వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.





Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com